# ఇంటర్కామ్



టి. జగన్నాథం

సిగరెట్ పైన సిగరెట్ కాలుస్తున్నాడు ప్రసాదరావు. ఒక రకమైన అనిశ్చిత స్థితిలో పడ్డట్టు కొట్టుమిట్టాడుతున్నాడు. తన సర్వీసులో ఎదురు కాని వింత పరిస్థితి తారపిల్లిందిన్నాళ్ళకు. జీవితంలో కనీసావసరాలకు మించినసంపాదన, సమాజంలో కొంత గుర్తింపుతెచ్చే చక్కటి పుద్యోగము ఉంటే ప్రతివ్యక్తీ తనవంటూ కొన్ని ఆదర్శాల్ని కట్టుబాట్లను ఏర్పరచుకొంటాడు. వీలైనంతవరకు వాటి పరిధిని మీరకుండ జీవించాలని కాంక్షిస్తాడు. ఈ ప్రిన్సిపుల్సే ఆ క్షిని నడిపించే, అజ్ఞాత శక్తులవి, అతడి వ్యక్తిత్వానికి వెన్నెముక లాటివవి చెప్పవచ్చును. ఏ కారణాలవల్ల నైన ఈ పరిధుల్ని మించి వడవాల్సొస్తే ఆత్మసాగర మథనం మొదలౌతుంది. అదుగో ప్రసాదరావుకు ప్రస్తుతం ఆ రకమైన సంకటమే మొదటిసారిగా సంప్రాప్తమైంది రెండు రోజుల్నుండి.

ప్రసాదరావు జితేంద్ర ఎండ్ జితేంద్ర ఆటోమొబైల్స్ కంపెనీలో ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గాపని చేస్తున్నాడు. జితేంద్ర ఎండ్ కంపెనీకి దేశ వ్యాప్తంగానూ, విదేశాల్లోను బ్రాంచిలున్నాయ్. చాల పేరు పొందిన కార్ల తయారి కంపెనీ కావటంతో పుద్యోగులకు మంచి జీతాలు, వసతులేకాక, పబ్లిక్‌లో కూడ మంచి స్థానముంది. ప్రసాదరావు ఎం.బి.ఏ. చదివి ఈ కంపెనీలో "కవెనెంటెడ్" హోదాలో ప్రవేశించి పదేళ్లకు కంపెనీ లోని పదిమంది సీనియర్ ఎక్సిక్యూటివ్స్‌లో ఒకడయ్యాడు. ముక్కుకు సూటిగా పోవటంవల్ల, వ్యాపార విషయాల్లో నైతేనేం, ఆఫీసు నిర్వహణలో నైతేనేం చాల నిక్కచ్చిగా నిజాయతీగా వుంటాడని పేరు పొందాడు. దొడ్డిదారి వ్యవహారాలు, చాటుమాటు కమిషన్ పద్ధతులు, లోపాయకారి, లాలూచి మార్గాలు అతడికి చాల దూరమని, వుద్యోగస్తులంతా అనుకొంటారు. ఈ ప్రసాదరావుకి రెండు రోజుల క్రితం సుదర్శనం మేష్టారు రూపంలో మొదలైంది అసలు బాధంతా.

రెండు రోజుల క్రితం సుదర్శనం మాష్టారు వచ్చారు ప్రసాదరావు ఇంటికి. సుదర్శనం మాష్టారంటే ప్రసాదరావుకి చిన్నప్పుడు చదువు, బుద్ధులు చెప్పిన ఒక గురువేకాక పితృతుల్యుడని చెప్పాలి. చిన్నప్పుడే ప్రసాదరావు తండ్రి చనిపోవటంవల్ల, తల్లి పెద్దగా చదువుకోక పోవటంవల్ల సుదర్శనం మేష్టారే కాలేజీలో హాస్టల్లో చేర్పించారు. గ్రూపు సెలక్షన్ గురించి సలహా యిచ్చి ధైర్యం చెప్పటమేగాక, అప్పుడప్పుడు హాస్టలుకొచ్చి మంచి, చెడ్డా వివరించటము— ఇవన్నీ ప్రసాదరావుకి మాస్టారంటే గొప్ప గౌరవాభిమానాలు కలుగజేశాయి. పెద్ద ఆస్తిపాస్తులు లేకపోయినా తిండికి, బట్టకూ లోటులేకుండా జరిగేది ప్రసాదరావు చిన్నతనంలో. కాని

యూకాన్
పేలుచుండ్రు నివారిణి.
అన్నిషాపులలోదొరకును
మూన్ ఫార్మా. విజయవాడ – 2.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడసనా
అవసరములేదు!



ఆంధ్రప్రదేశ్‌లో ఏజన్సీలు ఇవ్వబడును
VIJAYA : MPM

# ఇంటర్వ్యూ

చదువు సంధ్యల విషయంలో సలహా ఇవ్వటానికి, ఏ విషయానికైనా సేనంటూ పెద్ద దిక్కుగా నిలవటానికి అసలగా సుదర్శనం మాస్టారు గారు లేకుంటే ప్రసాదరావుకి ఈ చదువు అబ్బేది కాదని చెప్పాలి.

ఆటువంటి సుదర్శనం మాస్టారు రాక రాక వచ్చేసరికి ప్రసాదరావు ఆనందానికి అవధుల్లేక పోయినై. సకలోపచారాలు చేశాడు. సెలవుపెట్టి ఒక రోజంతా తన కారులో సిటీలో చూడవలసిన ప్రదేశాలన్నీ తిప్పి చూపాడు. మాస్టారుగారి కుటుంబాన్ని గురించి, మంచి చెడ్డలు ఆప్యాయంగా విచారించాడు. మాటల మధ్యలో సుదర్శనం గారు నెమ్మదిగా, సంకోచిస్తూనే తను వచ్చిన పని గురించి ప్రస్తావించారు.

"చూడు ప్రసాదూ, నేను చిన్న పనిమీద నీ దగ్గర కొచ్చాను. నిజానికి నిన్ను కోరకూడని సహాయమేననుకో. కాని చింతో మధనపడి సంకోచాన్ని బలవంతాన నెట్టేసి అవసరంకొద్ది వచ్చానయ్యా!" అన్నాడు మెల్లగా.

ప్రసాదరావు నొచ్చుకొన్నాడు. ఇప్పుడు రాని మాస్టారు తన దగ్గర కెందుకొచ్చాడని తట్టనందుకూ, తనే ముందుగా ఆయన అంతర్యం గ్రహించి చొరవగా ఆయన అవసరాన్ని గురించి వివరాలడగలేక పోయినందుకూ. పైగా మాస్టారు తన సహాయం కోరడానికి పడుతున్న సంకోచం చూసి తనని మరింత నిందించుకొన్నాడు మనసులో.

"మాస్టారుగారు దయచేసి అలా అనకండి. నావల్ల అయ్యేదైతే ఏ పనైనా నాసరే తప్పక జరిగినట్టే అనుకోండి. మీ సంకోచాలతో నన్ను మరింత చిన్నబుచ్చుకోనీకండి. ప్లీజ్, డో అన్. నన్ను ఆశీర్వదించాల్సిన మీరు ఇలా మాట్లాడ్డం బాగాలేదు" అన్నాడు ప్రసాదరావు హృదయపూర్వకంగా.

సుదర్శనంగారి ముఖం ప్రకాశవంతమైంది. ఒక్కసారి దీర్ఘంగా నిట్టూర్చి.

"నాకు తెలుసు ప్రసాదు నీ సంగతి. సరే ఇక అసలు సంగతి కొస్తాను బాబూ. నీకు తెలిసే వుంటుంది. మా రాముడు తెలుసుగా నీకు (వాడొక్కడే కదు నాయనా మాకీ చరమ దశలో ఆధారం) వాడు బి.కాం. పూర్తి చేసి రెండేళ్ళయింది. ఉద్యోగాలకోసం ప్రయత్నాలు చేసి విఫలుడై వేసారిన వాడి చరిత్రంతా చెబితే [illegible] ఇప్పుడు మీ కంపెనీలో అకౌంటెంట్ పోస్టుకు అప్లై చేశాడు. ఇంటర్వ్యూ సరిగ్గా పదిరోజుల్లో వుంది. నీవెలాగైనా ఈసారి వాడికా వుద్యోగం వచ్చేలా కాస్త సహాయం చెయ్యాలి. ఇదీ నా మనవి" అని తన బాధ్యత తీరినట్టు పక్కకు తిరిగారు.

గుండెలు గుభేలుమన్నాయి ప్రసాదరావుకి. అకౌంటెంట్ పోస్టులు ఖాళీ వున్నవి రెండు. వాటిలో ఒకటి అప్పుడే డిపార్టుమెంటులో పని చేస్తూ కనీసార్హతలున్న వారికివ్వాలి. మరొకటి బయటి నుండి రిక్రూట్ చేసి యివ్వాలి. ఆ పనంతా పర్సనల్ డిపార్టుమెంటు ఛీఫ్‌గా వున్న నాయర్ చూస్తాడు. తనకు దాంతో సంబంధంలేదు. నాయర్ తనకన్నా కొద్దిగా పై దర్జా ఆఫీసరు. తనకు బాగా కావలసినవాడే, మంచి స్నేహితుడు కూడ. కాని ఇంతకు మునుపే ఈ రిక్రూట్‌మెంటు కోసం తనకి వస్తున్న ప్రెషర్స్ గురించి.

ప్రసాదరావు దగ్గర గోడు వెళ్ళబోసుకొన్నాడు. ఇప్పుడు అన్నీ తెలిసి తనే నాయర్ దగ్గరకెళ్ళి ఏ ముఖం పెట్టుకొని అడగాలి? పైగా ఇటువంటి వ్యవహారాలు తనకు బొత్తిగా గిట్టవు. సరిపోవు కూడ. ఇవతల చూస్తే సుదర్శనం మాస్టారుగారి "మనవి"నూ. ఏమైతేనేం సుదర్శనంగారి కోరికను తీసివేసే శక్తి తనకు లేదనిపించింది.

"సరే మాస్టారూ. నాకు చేతనైనంతా నేను తప్పక చేస్తాను. మీ అబ్బాయిని గురించి పర్టిక్యులర్స్ ఇచ్చి వెళ్ళండి. నేను తరువాత చూస్తాను" అన్నాడు తన భావాలు పైకి తెలియనీకుండా. దానికే సుదర్శనంగారు పెద్ద బరువుదించుకొన్నట్టుగా నిట్టూర్చారు ఒక్కసారిగా. "థాంక్స్ ప్రసాదు. నాకు తెలుసు నువ్వు నా కోరికను మన్నిస్తావని. నిజానికి నిన్ను కొంత ఇబ్బంది [illegible] పరిస్థితి తలెత్తింది. పైగా [illegible] హారం మనిద్దరి స్వభావాలకు [illegible] కాని ఏం చేయాలి? [illegible] కడుపు [illegible] దాపురించినప్పుడు [illegible], పెద్దంతా

(తరువాత పేజీ చూడండి)

## అప్పు లభించును

రు. 20,000 లు అంతకు మించి, సరళమైన వడ్డీ మరియు సులభ వాయిదాలపై భవనములు, భూములు, షాపులు, పారిశ్రామిక యూనిట్లు, మిల్లులు, థియేటర్లు, ప్రయివేటు లిమిటెడ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, ఓనర్‌షిప్ ఫ్లాట్ల హామీలపై లభించును. వ్రాయండి లేదా నేరుగా సంప్రదించండి.

**SUPREME CORPORATION (Bankers)**

F. 15, 'EVEREST' 7th Floor, Near Famous Cine Laboratory,
Tardeo Road, BOMBAY-400034, Phone : **385126.**



## బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

### స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

**లోధ్ర**

75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడిన స్త్రీలు ఎందరో!

ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు ____________
విలాసము ____________
____________ PIN ________




**కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్** రాయపేట, మద్రాసు-14.

ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్.



## ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయితీ ఎన్నికలు

# ఓటర్ల జాబితా తయారు

ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా గ్రామ పంచాయితీలకు ఓటర్ల జాబితా తయారు చేయబడుతూంది.

**1978** జనవరి 1వ తేదీనాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసినవారు ఈ ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోడానికి అర్హులు.

**1978** అక్టోబరు 8వ తేదీనుండి నవంబరు 7వ తేదీ లోపల ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వస్తారు.

వెంటనే మీ పేరు నమోదు చేసుకోండి.


## ఇంటర్వ్యూ

(16వ పేజీ తరువాయి)

లకు బలం లేకుండా పోతుంది. "జీవన్ భద్రాణి పశ్యతి" అనికదా అన్నారు. "బయలాజికల్ నీడ్స్. మానసిక ఔన్నత్యానికి విప్పుడూ పై మెట్టులోనే వుంటాయి. అందుకే ఇలాంటి బలహీనతలు తప్పవు బాబూ" అని కూడ అన్వయించారు సుదర్శనంగారు. ఆ రోజే ఆయన తమ వూరికి తిరిగి పోయారు.

రెండు రోజులుగా నాయర్‌ని ఎలా కదిలించాలా అని ఆలోచించి చివరకు ఓచిన్న వుత్తరం రాసి పంపాడు ప్రసాదరావు. తన అవసరాన్ని గురించి, ఆరోజు మధ్యాహ్నం సెక్రటేరియట్‌కి వెళ్లాలని బయలుదేరుతుంటే అప్పుడే కారు దిగుతూ కనపడ్డాడు నాయర్. "నీవు కూడా నా బ్రూటస్" అన్న సీజర్ చూపులు చూసినట్టనిపించింది నాయర్ తనకేసి చూడగానే కాని నాయర్ మామూలుగా చిరునవ్వునవ్వి "ప్రసాదరావు నీ చిట్ చూశాను. ఓ కే. దానికో పరిష్కార మాలోచించాను. రేపు తెలుస్తుంది నీకు. గెటలాంగ్ బాయ్" అన్నాడు ఆఫీసులో కెళ్తూ "థాంక్స్ నాయర్" అన్నాడు పేలవంగా ప్రసాదరావు.

పరిష్కార మాలోచించానంటూ డేమటి ఇస్తానన్నక, కొంపతీసి మొండిచెయ్యి చూపుతాడో ఏమో? కాని తనింక చెయ్యగలిగిందేమిలేదు. "ఇచ్చినా, లేదన్నా నాయరే గతి" అనుకొన్నాడు ప్రసాదరావు. సుదర్శనంగారు వూరెళుతూనే వుత్తరం కూడా రాశారు. మరోసారి తమ అవసరాన్ని గుర్తుచేసి, సహాయాన్నర్థిస్తూ, చాల ఆశలు పెట్టుకొన్నట్టుగా వుంది ఆ వుత్తరం చూస్తే.

మరునటి రోజు ఆఫీసులో ఏదో పని చూసుకొంటుంటే, పర్సనల్ డిపార్టుమెంటు నుండి ఫోన్‌కాల్ వచ్చింది. ఆ డిపార్టుమెంటులో పని చేసే అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు సలీం మాట్లాడాడు. "నమస్కారం ప్రసాదరావుగారు. గుడ్ న్యూస్. మేము అకౌంటెంట్ పోస్టుకి వచ్చేవారం ఇదేరోజు ఓపన్ రిక్రూట్‌మెంటుకోసం ఇంటర్వ్యూ జరుపుతున్నాం. మీకు తెలిసే వుంటుంది. ఇంటర్వ్యూ కమిటీలో నేనుకాక మరిద్దరుంటారు ఛైర్మన్‌తో సహా. ఈ కమిటీకి

మిమ్మల్ని ఛేర్‌మెన్‌గా ఎన్నుకొన్నారు. అప్లికేషన్లన్నీ ప్రాథమికంగా పరిశీలించబడి ఒక్కో అభ్యర్థి వివరాలు రాసిన ఫైలు తీసుకొని మీవద్ద కొస్తాను. మరో అర గంటలో మీరు రెడీగా వుండగలరా?" అని అడిగాడు. ప్రసాదరావుకి ఆశ్చర్యము ఆనందమూ ఒక్కసారి కలిగాయి.

"ష్యూర్— థాంక్యూ ఫర్ ది న్యూస్. తొస్పుకరండి. మీకోసం ఎదురు చూస్తుంటాను" అన్నాడు బదులుగా. ఐతే నాయర్ ఆలోచించిన పరిష్కారం ఇదన్నమాట. ఎంత సహృదయుడు పాపం అనుకొన్నాడు ప్రసాదరావు. ఇంటర్వ్యూ కమిటి ఛేర్మన్‌దే చివరి నిర్ణయం. అభ్యర్థుల్ని ముగ్గురూ ప్రశ్నలువేసి మార్కులు వేసినా ఛేర్మన్ మరే కారణాలు చూపాల్సినవసరం లేకుండా అభ్యర్థుల్ని సెలక్షన్ చెయ్యవచ్చు. సెలక్షన్‌ల గురించి మానేజింగ్ డైరక్టర్‌కి నేరుగా లిస్టు పంపుతాడు ఛేర్మన్. ఏ పరిస్థితుల్లోనూ పై అధికారులకుగాని, పర్సనల్ డిపార్టుమెంట్ వాళ్ళకుగాని ఈ లిస్టును మార్చే అధికారముండదు. ఇకనేం సుదర్శనంగారి అబ్బాయికి ఇచ్చేసేస్తేపోలా ఈ ఒక్కసారికి అనుకొని తృప్తి చెందాడు ప్రసాదరావు.

పదినిముషాల్లోపలే ఫైల్సు తీసుకొని సలీం వచ్చాడు ప్రసాదరావు ఛేంబర్‌లోకి. కనీసార్హతలున్నవారు అరవై మంది ధరఖాస్తులు పంపుకొన్నారు. పాతికమందిని మొదటి వడపోతలోనే తీసివేయడమూ, మరో ముప్పైఐదుగురికి ఇంటర్వ్యూకి రమ్మని కోరడమూ అంతా అప్పుడే జరిగిపోయింది. వాళ్ల గురించిన విశేషాలని క్రోడీకరించి రాసిన ఫైలుని జాగ్రత్తగా చదివాడు ప్రసాదరావు. అప్పుడేమొదలైంది అతడికి పెద్ద డైలమా. సుదర్శనంగారి అబ్బాయి, కేవలం ఎం. కాం. సెకండు క్లాస్ అన్నది తప్ప మరే అర్హతలు లేవు. ముందు అనుభవమున్న అభ్యర్థులు పది మందున్నారు. సి. ఎ. లూ, ఐ. సి. డబ్ల్యూ.డి, లు వగైర ఎక్కువ క్వాలిఫికేషన్లున్నవారు పన్నెండు మంది వున్నారు. ఏ రకంగా తను సుదర్శనంగారి అబ్బాయికి సెలక్షనివ్వాలో తెలీలేదు. ఇవ్వదలచుకుంటే తప్పక ఇంటర్వ్యూలో మిగతా అభ్యర్థుల్ని ఏరిపారేసేలా ప్రశ్నించాలి. ఇదంతా చాల అన్యాయంగా తోచింది. తప్పదు మరి అనుకొన్నాడు. తన అంతరాత్మకు వ్యతిరేకంగానే అరగంట బ్రీఫింగ్ తరువాత ఫైళ్ళు ప్రసాదరావు దగ్గర వదిలేసి సలీం సెలవు తీసుకొన్నారు.

చెయ్యాల్సిన పాపం తన చేతుల మీదుగా చెయ్యలేక నాయర్ ఈ పన్నాగం ఆలోచించాడనిపించింది ప్రసాదరావుకు. లంచవర్లో మామూలుగా తన కార్లో ప్యాట్నీకెళ్ళటం అలవాటు ప్రసాదరావుకు. ఆ రోజు కు ఫ్లాస్కులో కాఫీ తెప్పించుకొని బిస్కెట్లు తింటూ కూర్చున్నాడు బైటికెవెళ్ళకుండా. లంచ్ బ్రేక్ పూర్తి కావస్తుండగా శర్మ వచ్చాడు ప్రసాదరావు గదిలోకి.

"రా శర్మా" అని ఆహ్వానించాడు అతన్ని. శర్మ సేల్సు; పర్చేజెస్ సెక్షన్‌కు అధికారి. ప్రసాదరావుకు ప్రాణస్నేహితుడు. వయసులో కాస్త పెద్దవాడే కానీ, ఇద్దరూ ఒకే వూరివాళ్ళు కావడంవల్ల మంచి స్నేహితులయ్యారు. ఒకప్పుడు ప్రసాదరావు భార్యకు గొప్ప సుస్తీ చేసి ఇంట్లో చేసే దిక్కులేనప్పుడు శర్మ తన యింటికి తీసుకుపోయి ఆమెకు సొంత కూతుర్లా ఇంట్లో చేయుటమేకాక నెలరోజులు ప్రసాదరావుని హోటల్లో ఒక్కపూట కూడ భోజనం చెయ్యనివ్వలేదు. ప్రసాదరావు కతన్ని చూస్తే చాల అభిమానం కూడానూ.

"ప్రసాదరావ్! నిన్ను సెలక్షన్ కమిటీకి ఛేర్మన్‌గా వేశారటకదూ! కంగ్రాట్స్. నా కిందాకే తెలిసింది. అయాం వెరీ హాపీ. ఎందుకో తెలుసా?" అన్నాడు నవ్వుతూ శర్మ. ప్రసాదరావు అంత సంతోషించలేకపోయాడు.

"ఆఁ ఏం ఛేర్మన్‌షిప్‌లెద్దూ. గొడవగా వుంది వ్యవహారమంతా" అన్నాడు చిరునవ్వుతోనే.

"ఇలాంటి ఛాన్సు వచ్చాక అనాల్సిందంతేలే. పోనీలే నాకెందుకదీ" అన్నాడు శర్మ కాస్త ముఖం ముడుచుకొని.

"అబ్బే! శర్మా ఏమిటసలు సంగతి? నేనేమన్నా నిప్పుడూ? అంత కోపమెందుకూ?" అని అనునయించాడు ప్రసాదరావు. చివరకు తేలింది అసలు విషయం. శర్మ బావమరది కూడా అకౌంటెంట్ పోస్టుకి అప్లయి చేశాడు. చాల అవసరంగా ఆ అబ్బాయి కివ్వాలి వుద్యోగం.

# చాలా పెద్ద కోడిగుడ్డు



ఈ గుడ్డు బరువు 150 గ్రాములు. తెనాలికి దగ్గరలో వున్న వల్లభాపురం గ్రామంలో, ఒక 'లెగ్‌హార్న్' కోడి పెట్టిన ఈ 'గుడ్డు' వెడల్పు 9 సెం. మీ. వుంది. 'కోడి'కి శస్త్రచికిత్సచేసి గుడ్డును బయటికి తీశారట !

[ ఫొటో : జోసేపల్లి, మురళి ]

నాయర్ చాల నిర్మొహమాటమైన వ్యక్తి. నాయర్ దగ్గరకైతే శర్మ అసలు వెళ్ళేవాడే కాదు. ప్రసాదరావు కనుక తప్పక చేస్తాడన్న ధైర్యంకొద్దీ అడిగాడు. చెయ్యక తప్పదు. పైగా యిది ప్రసాదరావుని శర్మ మిసెస్ కోరిన ఒకే ఒక వరం. చేసి తీరాలట. అదీ శర్మ మాటల సారాంశం. ప్రసాదరావుకి గుండెలు గుభేలుమన్నాయి. ఐనా తమాయించుకొని వుద్యోగాలకోసం వచ్చిన అభ్యర్థుల్ని గూర్చి టూకీగా చెప్పాడు శర్మకు.

"నాకు తెలుసులేవోయ్ అవన్నీ నా సెక్షన్‌లో ప్రతియేడు ఎంతమందిని సేల్సు వైపు నేను రిక్రూట్ చెయ్యటంలేదు. కమిటీ ఛేర్మన్ అంటే ఏమిటో నీకు మొదటిసారి కాబట్టి తెలీకపోవచ్చుకాని. సలీంని పిలిపించి రూల్సు అన్నీ తెలుసుకో. నేను చెప్పింది గుర్తుంచుకో. ఈ చీటీలో మావాడి డిటైల్స్ ఇచ్చాను. జాగ్రత్త. అడ్వాన్స్‌గా నావి, నా శ్రీమతివి కృతజ్ఞతలు కూడా తెలియజేసుకుంటున్నాను. మరి వస్తానుండని" వెళ్ళిపోయాడు శర్మ.

ఉన్న ఒక్క పోస్టుకు ముప్పైఐదు మంది ఇంటర్వ్యూ కొస్తున్నారు. దానిలో ఏమాత్రం పనికిరాని ఇద్దరు. చివరకు మిగిలేలా వుంది. అసలే నిజమైన అర్హత లున్న వాళ్ళనెలా పక్కకు నెట్టాలా అని

# అగ్ని పర్వతాల నుంచి విద్యుచ్ఛక్తి!

హవాయిలో కిలాయువా అని ఒక బ్రహ్మాండమైన అగ్ని పర్వతం ఉన్నది. భూగర్భంలో వేడి ఈ అగ్నిపర్వతానికి ఇంధనం. ఈ అగ్ని పర్వతం సజీవంగానే ఉంటుంది. ఈ వేడిని బయటికి తీయగలిగితే, దాన్ని చౌక ఇంధనంగా మానవుడు ఉపయోగించుకొనవచ్చు

అమెరికా ప్రభుత్వ సహకారంతో హవాయి ఇంజనీర్లు 69 లక్షల డాలర్ల ఖర్చుతో మూడు మెగావాట్ల ప్రయోగాత్మక విద్యుదుత్పాదన కేంద్రం ఒకదాన్ని కిలాయువా పర్వతం అంచులలో నిర్మించారు ఇక్కడ 1965 మీటర్ల అడుగున ఒక వేడి నీటి బుగ్గని కనుగొన్నారు. ఈ నీటి నుంచి అధికోష్ణం, అధిక పీడన ఆవిరి సేకరించి దానితో ఎలెక్ట్రికల్ జనరేటర్ ని నడపటానికి యత్నిస్తున్నారు.

ఇక్కడి భూగర్భ జలం వేడి 358 సెంటిగ్రేడ్ డిగ్రీలు ఉంటుంది. 500 మెగావాట్ల విద్యుత్తును జనింపచేయటానికి ఈ నీటిలోని శక్తి ఉపయోగపడి 5 లక్షల మంది ప్రజల అవసరాలకు ఉపయోగపడుతుంది.

కిలాయువా అగ్ని పర్వతం బద్దలైనప్పుడు విడుదలైన శక్తి తాకిడికి ఏర్పడిన ఒకలోయ ప్రాంతంలో హవాయి యంత్రాన్ని నెలకొల్పారు అక్కడ భూగర్భాన్ని తొలిచి వేడినీటి బుగ్గని కనుగొన్నారు.

ఇకముందు కిలాయువా ప్రాంతంలో మొత్తంలో భూగర్భ ఉష్ణం ఎంత ఉంటుందో అంచనా వేయటానికి శాస్త్రజ్ఞులు ప్రయత్నిస్తున్నారు. హవాయి దీవుల పరంపర అగ్నిపర్వతాల ప్రేలుళ్ల ద్వారానే ఏర్పడిందనిసిద్ధాంతీకరించారు గనుక ఈ దీవులలో ఇలాంటి ప్రదేశాలు ఇంకెన్నో ఉండవచ్చు

ఈ 3 మెగావాట్ల విద్యుదుత్పాదక యంత్రం 1980 లో పని ప్రారంభిస్తుంది. తరువాత ఇంకా పెద్ద పెద్ద యంత్రాలను నిర్మించాలనుకొంటున్నారు. 23 మెగావాట్లు మొదలు 500 మెగావాట్ల దాకా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల యంత్రాలను నిర్మించాలని యోచన.

ఇటలీ, జపాన్, న్యూజిలెండ్, ఎల్ సాల్వడార్ ఐస్‌లెండ్, ఫ్రాన్సు, జర్మనీలలో కూడా అమెరికా ఎనర్జీ విభాగం సహకారంతో భూగర్భస్థ వేడిమి శక్తి ద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు కృషి జరుగుతున్నది.

[ ఎవర్లి డిస్పాచ్ ]

ఆలోచిస్తుంటే పులి మీద పుట్ర అన్నట్టు శర్మ బావమరిదొకడు తయారు. వీటిమధ్య తను పని చేస్తున్న కంపెనీకి, తనను నమ్మి అంత బాధ్యత తనమీద వేసిన ఆర్గనైజేషన్‌కు తను తలపెడుతున్న ద్రోహం మాటేమిటి. ఈ రకంగా రెండు రోజులు మథన పడాల్సొచ్చింది ప్రసాదరావు.

చివరకు శర్మ బావమరిదికే యిస్తేపోలా అనుకొన్నాడు లాభనష్టాలు బేరీజు వేసుకొని. నిజానికి అతడికి శర్మ బావమరిదన్నది తప్ప మరే అర్హతలూ లేవు. కాని తనలాంటి వాడు సెలక్షన్ కమిటీ ఛేర్మన్ అయితే ఆ అర్హత చాలదూ మరి అనుకొన్నాడు కసిగా. ఇంతలో సుదర్శనంగారి దీనవదనం గుర్తుకొచ్చింది. పోనీ తన పలుకుబడి నుపయోగించి వాళ్లబ్బాయికి మరేదైన వుద్యోగం వేయిద్దాం అనుకొన్నాడు. పైగా తను ఛేర్మన్ అయిన సంగతి ఆయన కెలాగూ తెలియదు కదా. ' కాని శర్మతో పేచి పెద్దది మరి. శర్మని కాదని ఆఫీసులో కాలం గడపటం కష్టమే. ఇలా సరిపుచ్చుకొనే ఆలోచనల్తో నుదురు పట్టుకు కూర్చొన్నాడు ప్రసాదరావు. టెలిఫోన్

## ఇంటర్వ్యూ

గింగుర్లెత్తేలా మోగేసరికి ఈ లోకంలో కొచ్చి ఫోను తీసుకొన్నాడు.

"మే ఐస్పీక్ టు మిస్టర్ ప్రసాదరావు ఛీఫ్ ఆఫ్ ఆర్గనైజేషన్ ఎండ్ మెథడ్స్ డివిజన్ ఆఫ్ జితేంద్ర ఎండ్ జితేంద్ర కంపెనీ ప్లీస్" అన్న తియ్యని కంఠం వినబడింది.

"ఎస్, యా ఆర్.ఎస్, దిసీజ్ ప్రసాదరావు" అన్నాడు.


"మార్నింగ్ సర్, అయాం లీనా కనీట్కర్. ప్రైవేట్ సెక్రటరి టు మిస్టర్ జె.వి హెచ్ భల్లా హివుడ్ స్పీక్‌టుయూనౌ ప్లీజ్ హోల్డ్" అన్నది. ఒక్కసారి గుండె లయతప్పినట్లైంది ప్రసాదరావుకు. జై వీర హనుమాన్! భల్లా జితేంద్ర ఎండ్ జితేంద్ర కంపెనీలో మేజర్ షేర్‌హోల్డర్ ఇలాటివే వీటిని మించినవీ వేరే రంగాల్లో ఎక్కువ పరిశ్రమల కధిపతి ఆయన. దేశంలోనే గొప్ప పారిశ్రామిక వేత్తల్లో ఒకడు. తమ ఎం. డి. ఆయన తమ్ముడి కొడుకే.

"నమస్కారం ప్రసాదరావుగారు మీకు నేను గుర్తున్నానను కొంటాను. కులాసానా తమరు ?" మెత్తగా మర్యాదగా వుంది.

భల్లా కంఠస్వరం. స్వచ్ఛమైన తెలుగు మాట్లాడతా రాయన.

"ఎంత మాట? మీకు నేను గుర్తుండటమే నా అదృష్టం. మీరు నన్ను గుర్తుంచుకొని ఫోన్ చేశారంటే అది మీ గొప్పతనమూ నా అదృష్టమూనూ. మరేనండి" అన్నాడు వినయంగా.

"అది మీ సహృదయత. సరే, మీతో ఓ చిన్న పనుండి ఫోన్ చేశాను. మరేంలేదు. జితేంద్ర ఎండ్ జితేంద్రాలో అకౌంటెంట్‌ని రిక్రూట్ చేస్తున్నారు. తమరు దానికి ఛేర్మన్ కదూ! మా అబ్బాయొకడు ఇంటర్వ్యూ కొస్తున్నాడు. కాస్త కనిపెట్టాలి. నా సెక్రటరి మీ దగ్గరకు వివరాలు తీసుకొని వస్తుంది. మీ ఎం.డీ.నే అడగొచ్చనుకోండి. కాని నా స్నేహితులు మీరుండగా, చేసేవారు మీరుకాగా స్నేహాన్నేమిటడగటమనుకొన్నాను, ఉంటాను నమస్తే" అని ఫోన్ పెట్టేశారు భల్లాగారు. పడింది మరో పిడుగనుకొన్నాడు ప్రసాదరావు. ముచ్చెమటలు పట్టాయి. భల్లాను కాదనుకొంటే తనకు పుట్టగతులుండవు. అయినా




## మూడు విధాల స్వభావాలు

భర్తృహరి సుభాషితాలు చదువుకున్నప్పుడు ఉత్తమ, మధ్యమ, అధమ, అధమాధముల స్వభావాలను తెలిపే పద్యం అందరూ గ్రహిస్తారు. తమ పని మానుకుని, ఇతరుల పనిని చేసేవారు ఉత్తములనీ, తమ పని చేసుకుంటూ, ఇతరుల పని చేసేవారు మధ్యములనీ, తమపని కోసం ఇతరుల పనిని చెడగొట్టేవారు అధములనీ, తమపని లేకపోయినా ఇతరుల పనిని పాడు చేసేవారు అధమాధములనీ, వారి వారి స్వభావాలను దానివల్ల గ్రహించవచ్చు.

దీనివల్ల సన్మార్గులెవరో, దుర్మార్గులెవరో తెలుస్తున్నది. ఈ విధంగానే కాకుండా చెడ్డతనంలేని వాళ్ళలోనే మూడు రకాల స్వభావాలు కలవారు ఉన్నారు.

(1) తాము ఎవ్వరి జోలికీ పోకుండా ఉన్నప్పటికీ ఇతరులు తమకు అపకారం చేస్తారనుకోండి. దానిని సహించక, తమకు హాని కలిగించిన వారికి అపకారం తలపెట్టడం కొందరి స్వభావం. అట్టివారిని చెడ్డవారని చెప్పలేము. కుటిలుల విషయంలో కుటిలంగానే ప్రవర్తించవచ్చుననే నీతి ఉన్నది. అందువల్ల అలా చెయ్యడం సరి కాదని చెప్పలేము.

కొందరు తమకు ఉపకారం చేసినవారికి ప్రత్యుపకారం చేస్తారు. అది కొంత ప్రేమకు, గౌరవానికి చిహ్నం. కృతజ్ఞత చూపినట్లు అవుతుంది. అంతేకాదు. చేసిన మేలు మరిచిపోతే కృతఘ్నత అవుతుంది. కాబట్టి ఉపకారికి ప్రత్యుపకారం చెయ్యడం న్యాయమని అందరూ అంగీకరిస్తారు.

ఈ రెండు పద్ధతుల కంటే ఉత్తమమైన పద్ధతి మూడవది. తనకు అపకారం చేసినవారికి—ఆ అపకారం సంగతి మరచిపోయి ఉపకారం చెయ్యడం! తనను ఒకరు కొట్టినా, మరే అపకారం చేసినా సహించడం కొంత కష్టమే! అయినా, ఎటువంటి ఉద్రేకానికీ లోనుకాకుండా శాంతం వహిస్తారు. అంతేకాకుండా ఎదుటివారిని మంచి మార్గంలో పెట్టడానికి సర్వవిధాలా యత్నిస్తారు. ఆ యత్నమే అపకారికి ఉపకారం చెయ్యడం. అదే అతనిలో ఉండే నేర్పరితనం! ఈ ఉపకారంతో ఎటువంటి వాడైనా తప్పక లొంగిపోతాడు. అతని మనస్సు పూర్తిగా మారిపోతుంది. ఈ రీతిని ఉపకారం చేసే వాడికి శత్రువులు ఉండనే ఉండరు అందరూ మిత్రులే!

## ఇంటర్వ్యూ

తన కంసర్న్‌లో ఎక్కడైనా పెద్ద ఉద్యోగమివ్వించగలిగిన భల్లా తననెందుకు ప్రాణం తీయాలి. పోనీ ఎం. డీ నే అడగరాదు. ఎందుకడుగుతాడు? తనలాంటి వాణ్ణి యిరుకున పెట్టి పని చేయించుకోగలిగినపుడు. తన తమ్ముడి కొడుకునెందుకు బాధించటమనుకొన్నాడేమో.

ప్రసాదరావు ఇప్పుడే మళ్ళీ పునః పరిశీలన చేసుకొని భల్లాగారి అభ్యర్థి కివ్వక తప్పదనుకొన్నాడు. చిరాగ్గా ఇల్లు చేరుకొని బట్టలు మార్చుకొంటూ భార్య దగ్గర తన బాధంతా వెళ్ళబోసుకున్నాడు. ఆమె శర్మ బావమరిది కివ్వకపోతే బాగుండదన్న అభిప్రాయం వెలిబుచ్చింది. లాభనష్టాలు బేరీజు వేసుకొని విశదీకరించినా ఆమె శర్మగారిని తృప్తిపరచాలనే పట్టు పట్టింది. ఎక్కువ వాగ్వాదం పెట్టుకోకుండా పడుకొన్నాడు.

అర్ధరాత్రప్పుడు ఫోన్ మ్రోగింది. ప్రసాదరావుకి కంపెనీవారే, ఇంటికి ఫోన్ ఇచ్చారు. బొంబాయిలో వున్న హెడ్డాఫీసు నుండి రాత్రనక పగలనక ఫోన్ వస్తూనే వుంటుంది. ఫోన్ తీసుకొన్నాడు. ట్రంకాల్ ఫ్రం ఢిల్లీ అంది ఆపరేటర్.

ఢిల్లీ నుండి ఎవరు మాట్లాడుతారాని ఎలర్ట్ అయ్యాడు. అది ఇండస్ట్రీస్ మినిస్ట్రీ వారి సెక్రటేరియట్‌నుండి. అండర్ సెక్రటరీటు ఇండస్ట్రీస్ మినిష్టరు మాట్లాడాడు. జితేంద్ర ఏండు జితేంద్ర వారిస్తున్న అకౌంటెంట్ పోస్టు మినిష్టరుగారి అభ్యర్థికివ్వా'' అని, శ్రీహరి ఆజ్ఞ. అది ఫోన్ తెచ్చిన తాకీదు.

తల తిరిగిపోయింది ప్రసాదరావుకి. మరో మూడు రోజుల్లో ఇంటర్వ్యూలు జరపాలి. ఇంకెన్ని రానున్నాయో, ఉన్న ఆ ఒక్క ఖాళీకి అని భయపడ్డాడు. సెక్రటరీని పిలిచి తనకేదైన ఫోన్ వస్తే తనని పిలవొదని ఆజ్ఞ జారీ చేశాడు. ''పర్సనల్'' అని రాసుంది. తన వద్దకు తెచ్చిన ఉత్తరాల్ని కూడ చూడకుండా లోపల పడేశాడు. ఆఫీసులో కూర్చొని రొటీన్ వర్క్ చూసుకొంటుంటే నాయర్ స్వయంగా వచ్చాడు. నఖశిఖ పర్యంతం మండిపోయింది. మింగేద్దామన్నంత కోపం వచ్చింది ప్రసాదరావుకి నాయర్ని చూడగానే. విరుచుకొనిపడి దులిపేశాడు, తన బాధలన్ని ఏకరువు పెట్టి. నాయరు ఫక్కున నవ్వాడు తన ఆవేశం చూసి.

''ఈ మాత్రానికే యింత హైరానపడితే ఎలాగయ్యా ప్రసాదరావు. నేను ప్రతిసారి ఈ బాధలన్ని పడలా, మా గతేమిటంటావ్ మరి?'' అన్నాడు చిరునవ్వుతోనే.

''బాబ్బాబు. నన్నెలాగైనా గట్టెక్కించు ఈసారికి మరోసారి ఇలాటి ఎప్పైంట్‌మెంటుకు ఒప్పుకోను బుద్ధుంటే!'' అని బతిమలాడాడు.

''నేనేం చెయ్యలేను ప్రసాదరావ్. ఇటీజ్ టూలేట్ నౌ. నాకోసారిలాగే విషమ పరిస్థితి ఏర్పడి గుండెజబ్బు మొదలైంది. దాంతో హటాత్తుగా మెడికల్ లీవు పెట్టి నెలరోజులు రెస్టు తీసుకోవాల్సొచ్చింది. ఏంచేద్దాం మరి తప్పదు'' అన్నాడు నాయర్ బయటికెళ్ళడాని కుద్యుక్తుడౌతూ.

మరో అరగంటలో ప్రసాదరావుకు గుండె నొప్పి వచ్చి, ఆఫీసులోనే విరుచుకుపడిపోయాడని అంబులెన్స్‌లో నర్సింగ్ హోముకు తీసికెళ్ళబడుతున్న ప్రసాదరావుని చూసేందుకు స్టాఫంతా తరలి వచ్చింది. కాని నాయర్ మాత్రం నిశ్చింతగా కార్లో ఇంటికెళ్ళిపోయాడని చాలమంది హైరానపడ్డారా రోజు జితేంద్ర ఏండు జితేంద్రా కంపెనీలో.